Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 301 21 శనివారం డిసెంబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00



## కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని

# కాంగ్రెస్ కుట్ర

### కావాలనే బీఆర్ఎస్‌పై బురద

### జల్లే యత్నం - హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ సమాజం):**

కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు.




## బీఆర్ఎస్ కు సీఎం

# రేవంత్ రెడ్డి సవాల్

### ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు

### సిద్ధం బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం



**హైదరాబాద్, డిసెంబర్ 20(తెలంగాణ సమాజం):**

తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత 2 రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడించారు. 'హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి.?. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను. న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు. కాగా, ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలన కలిగిస్తోంది.

# భారత్‌కు ట్రంప్ బెదిరింపు !


మిగతా 8 లో

కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన ఎలా ఉండబోతోందో ఇప్పటికే ఒక అంచనా ఏర్పడింది. ఆయనలో బెదిరింపు దోరణి ఎక్కువగా కనిపిస్తోంది. అగ్రరాజ్య అధినేత అనే అహంకారం అది. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ ఓపెన్‌గా చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు.

# హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత


మిగతా 8 లో

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**హరియాణా, డిసెంబర్ 20(తెలంగాణ సమాజం) :**


ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా (89) శుక్రవారం కన్నుమూశారు. గురువారం రాత్రి ఆయనకు గుండె పోటురాగా, ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ఆయనను వైద్యులు రక్షించలేకపోయారని పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు.మాజీ ఉపప్రధాని దేవీలాల్ కుమారుడైన ఓం ప్రకాశ్ చౌతాలా హరియాణాకు ఐదు సార్లు (1989 నుంచి 2005 వరకు) ముఖ్యమంత్రిగా పనిచేశారు.

## హైకోర్టులో కేటీఆర్

# క్వాష్ పిటిషన్

**హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ సమాజం):**

తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరపు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టు నేడు విచారించనుంది. కాగా, లంచ్ మోషన్‌ను సింగిల్ బెంచ్ తిరస్కరించడంతో.. సీజే బెంచ్ ముందు పిటిషన్‌ను దాఖలు చేశారు.కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. దీంతో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1)(ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.






తెలంగాణ సమాజం

# ఆటో డ్రైవర్ల సమస్యలు.పరిష్కారం చేయాలి మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్ వలన నష్టపైన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

**అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ఎఐటియుసి నాయకులు సతీష్**

**ఆటో కార్మికులు ముందస్తు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా**

**ఖండించిన ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి**

**తెలంగాణ సమాజం కంగ్టి, డిసెంబర్ 20**

ఆటో కార్మికులకు ప్రభుత్వ మాదుకోవాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా నారాయణఖేడ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది కార్మికులకు ప్రభుత్వం ప్రతినెల ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు కనీసం అమలు చేయట్లేదు ఫ్రీ బస్ సౌకర్యాలు కల్పించిన తర్వాత ఆటో డ్రైవర్ పరిస్థితి అద్వానంగా మారింది అన్నారు ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్ కి ప్రతినెల ప్రతి ఆటో డ్రైవర్ కి 15000 రూపాయలు చెల్లించాలి ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ అందరికి కూడా ప్రభుత్వ మాదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఏఐటియుసి నాయకులు అశోక్ సాయిలు సల్మాన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




# నూగూరు వెంకటాపురం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి.20**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో శుక్రవారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నూగూరు వెంకటాపురంలోనీ అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అంతేకాకుండా కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయాలని, భేశరతుగా భారతీయులందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా ఏటూరునాగారంలో తుడుం దెబ్బ 9వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి.

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి. 20**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఘణపురం గ్రామంలో శుక్రవారం తుడుం దెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో వాజేడు మండల తుడుం దెబ్బ అధ్యక్షులు సోడి సారబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు మాట్లాడుతూ 1/59,1/70 చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల నిర్మాణాలని అరికట్టాలని బహుళ అంతస్తుల నిర్మాణం నిర్మించిన వాటిపై ఎల్ టి ఆర్ కేసులు పెట్టాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పీసా చట్ట ప్రకారంగా గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని అలాగే గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని అన్నారు అంతేకాకుండా పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లకు పథకం సైతం అర్హులకు ఇవ్వాలని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో తుడుం దెబ్బ తొమ్మిదవ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 22 నుండి 23 వరకు జరగనున్నాయని అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని ఈ యొక్క మహాసభలు జయప్రదం చేయాలని తెలియజేశారు.ఈయొక్క అత్యవసర సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు చింత సోమరాజు , పాయం కిరణ్ తొర్రేం సంతోష్, చేప లక్ష్మణ్, అట్టం లక్ష్మణమూర్తి, పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి.20**

వాజేడు: ములుగు జిల్లాఏటూర్ నాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎటునాగారం ఎస్సై తాజుద్దీన్ చేతుల మీదుగా అక్కడి యువతకు వాలీబాల్ కిట్ నెట్టు మరియు వాలీబాల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ కేవలం క్రీడల వల్లనే యువత సారికంగా మానసికంగానే దృఢంగా ఉంటారని యువత క్రీడల్లో కూడా రాణించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తమ వంతు సహాయ సహకారాలు చేస్తామని యువతకి మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు, చిడెం సాయి ప్రకాష్ మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.



# వాజేడు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి.20**

ములుగు జిల్లా వాజేడు మండలంలోనీ కొంగాల గ్రామపంచాయతీ పరిధిలో గల జగన్నాధపురం,గ్రామం వాజేడు ఆటో యూనియన్ సభ్యుడు కొప్పుల ప్రశాంత్ కుమారుడు,

మానస్ మేఘనాథ్ఇటీవల జ్వరం తో బాధపడుతూ మృతి చెందగా 5వ రోజు కార్యక్రమానికి హాజరై వాజేడు ఆటో యూనియన్ సభ్యుల తరుపున 4000 రూపాయలు నగదు మరియు ఒక 25 కేజీల సన్నబియ్యం బస్తా ఆర్థికంగా అందించడం జరిగింది.ఈయొక్కకార్యక్రమానికి వాజేడు ఆటో యూనియన్ అధ్యక్షులు జిమ్మిడి చిరంజీవి,ఉపాధ్యక్షుడు కుప్ప సారయ్య, ములుగు జిల్లా కార్యర్ధర్శి, లేగల ప్రవీన్, జనగాం కేశవరావు, కుమ్మరి ఎల్లారావు,బగుతూ సిద్దార్ధ, తిప్పనపల్లి సమ్మయ్య,కుప్ప సాంబాశివరావు,కుమ్మరి మల్లయ్య,కుప్ప రాంబాబు. తదితరులు పాల్గొన్నారు..




# పాత కొత్తగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించారు

**10 వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్**

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సమాజం జిల్లా బ్యూరో) :**

పాత కొత్తగూడెంలో గతంలో ఇళ్ల స్థలాలు పొందిన రామవరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని 10 వ వార్డ్ కౌన్సిలర్ మునుగడప పద్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇందిరమ్మ స్థలాల వద్ద ఏర్పాటుచేసిన లబ్ధిదారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రామవరం లో 1/70 , సింగరేణి యాజమాన్యంలో స్థలాలు ఉన్నందువల్ల రామవరం లో ఇందిరమ్మ ఇల్లులకు అర్హత సాధించే అవకాశం లేకుండా పోతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం ఎంక్వయిరీ లో దరఖాస్తుదారుడుని మీకు సొంత స్థలం ఉన్నదా? ఉంటే అది ఎక్కడ ఉంది అనగా రామవరంలో అనగానే ఆ కాలంలో సొంత యజమాని అనకుండా ప్రైవేట్ ల్యాండ్ అని ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. అలాంటప్పుడు రామవరం ప్రాంత ప్రజలకి ఇందిరమ్మ ఇల్లులు వర్తించటం ప్రశ్నార్థకంగా మారిందని ఆమె అన్నారు. ఇటు పాత కొత్తగూడెం లబ్ధిదారులకు ఇల్లులు ఇవ్వకుండా, రామవరం లో ఉన్న సొంత స్థలాల లబ్ధిదారులకు ఇల్లులు మంజూరు చేయకపోతే తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని ఇది తీరని అన్యాయమని అన్నారు .అధికారులు ఇట్టి విషయాలను దృష్టిలో పెట్టుకొని పాత కొత్తగూడెం ప్రాంతంలో స్థలాలు పొందిన లబ్ధిదారులకు ప్రత్యేక పద్ధతిలో ఇల్లులు మంజూరు చేయాలని, అలాగే రామవరం ప్రాంత దరఖాస్తుదారులకు కూడా న్యాయం చేయాలని జిల్లా అధికారుల కు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లబ్ధిదారులు ఎం కవిత, రమ్య ,గుంజ మంగమ్మ, రాజేశ్వరి ,సాజిద, రావిచెట్టి పద్మ, నిశాంత్ ,అశోక్, ఉపతల శ్రీను ,గుంజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# మృత్యుని కుటుంబానికి అండగా ఉంటాం

## కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

**( కులకచర్ల : తెలంగాణ సమాజం : డిసెంబర్ : 20)**

మృత్యుని కుటుంబానికి అండగా ఉంటామని కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. కులకచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామ నివాసి అయిన మన్నె చిన్నయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించడం జరిగింది. ఇట్టి మరణ వార్తను తన ట్రస్టు సభ్యుల ద్వారా తెలుసుకున్న శరత్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని కల్పించడానికి తన ట్రస్టు సభ్యులను వారి ఇంటికి పంపించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించినారు.ఈ కార్యక్రమంలో సాల్విడ్ మాజీ సర్పంచ్ బాలయ్య, చాపల గూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, కేశవులు, రమేష్, కాజాపాషా,వెంకటయ్య,రమేష్,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు




# క్రీడల్లో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యత సాధించాలి.

**22న ఉమ్మడి జిల్లా సీనియర్ ఖోఖో జట్ల ఎంపిక:**

**ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి**

**నాతి కృష్ణమూర్తి.ఖోఖో కోచ్ నూకల నాగేశ్వరరావు.**

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 20.**



ఉమ్మడి జిల్లా సీనియర్ ఖోఖో జట్ల ఎంపికను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మండల కేంద్రం యందు ఈ నెల 22 తేదీన (ఆదివారం) నాడు ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనాలనుకునే జిల్లాలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు జిల్లా ఖోఖో సంఘం బాధ్యులు,వ్యాయామ ఉపాధ్యాయులు,ఖోఖో కోచ్ లు ఎంపికలో పాల్గొని ప్రోత్సహించగలరని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనాలనుకునే క్రీడాకారులు వారు తమ యొక్క ఒరిజినల్ ఆధార్ కార్డు మరియు జిరాక్స్ కాపీలతో హాజరు కాగలరని, ధ్రువ పత్రములు లేనివారిని ఈ ఎంపిక పోటీల్లో పాల్గొననివ్వరని, ఆసక్తి కలిగిన వారు 22 వ తేది ఆదివారం ఉదయం 9 గంటల వరకు టిటిడబ్ల్యూ ఆర్ఎస్ బాలురు కళాశాల యందు నూకల నాగేశ్వరరావు,ఖోఖో కోచ్ డి. స్వాతిలకు రిపోర్ట్ చేయగలరని తెలియజేశారు. ఈ ఎంపికలో ఎంపికైన క్రీడాకారులు జనవరి 8 ,9,10,11 తేదీలలో వరంగల్ జిల్లా గీసుకొండలో జరుగుతున్న 57 వ సీనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్. నాతి కృష్ణమూర్తి:9866368843 ఎన్.నాగేశ్వరరావు:630008534, డి.స్వాతి:9912754498.

# ధర్మారం గ్రామ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక కాలి నడకలతో

**పాఠశాలకు వెళుతూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థిని విద్యార్థులు**

**ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మారవా..??**

**వెల్దుర్తి/ నర్సాపూర్ /తెలంగాణ సమాజం డిసెంబర్ 20**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామానికి చెందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక కాలినడకతో పాఠశాలకు వెళ్లడం జరుగుతుందని ధర్మారం గ్రామానికి చెందినటువంటి విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేశారు నిత్యం పాఠశాలకు వెళ్లాలంటే కాలినడకతోని వెలవలసి వస్తుందని ఆర్టీసీ ఉచిత సౌకర్యం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి సమాచారం గడుస్తున్నా కూడా విద్యార్థినిలు ఉచిత బస్సు ప్రయాణాన్ని చేయలేకపోతున్నామని మా గ్రామం నుండి కుక్కునూరు జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లాలంటే 5 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళుతున్నామని పాటశాల సమయానికి వెళ్లలేక ఎన్నో ఇబ్బందులకు గురి కావడమే కాక ఒక్కొక్క రోజు మేము పాఠశాలకు వెళ్లేసరికి ఉపాధ్యాయులు పాఠాలను మొదలుపెట్టడంతో పఠంశాలు అర్థం కాకుండా విద్యా బోధనలో వెనకబడిపోతున్నామని వేపోయారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో బాగుపడతారని తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలలో కీలక పాత్రలు వహించింది విద్యార్థులేనని నేటి బాలలే రేపటి పౌరులు అనే సామెతను విద్యార్థిని విద్యార్థులే నిజం చేస్తారని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి చెందింది అనే నిదర్శనానికి మా ధర్మారం గ్రామ విద్యార్థిని విద్యార్థులమేనని ధర్మారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకొని పై చదువుల కోసం కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కువెళ్లాలంటే నిత్యం నడుచుకుంటూ వెళ్లవలసి వస్తుందని 5 కిలోమీటర్లు నడవలేని విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి వరకు చదువుకొని చదువు ఆపివేసిన విద్యార్థిని విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని ఇకనైనా అధికారులు నాయకులు మా గ్రామ విద్యార్థులు విద్యార్థులపై కనికరించి మాకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని పత్రికముకంగా కోరుకుంటున్నామని ధర్మారం గ్రామ విద్యార్థిని విద్యార్థులు తెలియజేశారు



# చౌడాపూర్ మండల కేంద్రం లో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా క్షమాపణ చెప్పాల్సిందే.. వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్..

(చౌడాపూర్ తెలంగాణ సమాజం ప్రతి నిది )20

చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పి. అశోక్ రాజకీయాల లబ్ధి కోసం అంబేద్కర్ను వాడుతున్న రాజకీయ పార్టీలు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆ.ర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను ఆయన వెంటనే క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో అంబేద్కర్ వారసులం బిజెపికి తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు ఖండించి అంబేద్కర్ గురించి ఎవరు తప్పుగా మాట్లాడిన సహించేది లేదని హెచ్చరించారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేద్కర్ దేవుడు బిజెపి పార్టీ నాయకులకు ఆ పార్టీకి నచ్చకపోతే అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ సంఘము అధ్యక్షులు ప్రభు. గంగ్యనాయక్ లక్ష్మన్ డి. జంగయ్య పి.భరత్ ఇబ్రహీం జంగీర్ బాలు నాసిమ్ %ఎ.౧% అగ్బర్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి 120 మీటర్ల వెడల్పుతో 4 వే కు రంగం సిద్ధం.

## తాళ్లవీరప్పగూడెం,ఇర్కిగూడెం, వాడపల్లి, రైతుల పంట పొలాల నుండి తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దు వరకు ఏర్పాటు.

దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి 20 డిసెంబర్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రారంభ దశ నుండి దామరచర్ల నుండి పవర్ ప్లాంట్ వరకు రహదారి లేక ఎంతోమంది అవస్థలు పడ్డారని ఎట్టకేలకు ప్రభుత్వం రహదారి నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది.నల్లగొండ జిల్లా దామచర్ల మండలం వీర్లపాలెంలో గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి తాళ్ళవీరప్పగూడెం,ఇర్కిగూడెం,వాడపల్లి కి చెందిన రైతుల పంట పొలాల గుండా తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దు తనకి కేంద్రమైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బోర్డర్ వద్ద నార్కెట్ పల్లి- అద్దంకి జాతీయ రహదారి కృష్ణానది బ్రిడ్జి వరకు 120 మీటర్ల వెడల్పుతో ఫోర్ వే ను నిర్మించుట కొరకు తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ కు సంబంధించిన సిబ్బంది ద ఇండియా సిమెంట్ యాజమాన్య సిబ్బందితో కలిసి శుక్రవారం సర్వే చేయడం జరిగింది.ఈ రహదారి గుండా యాదాద్రి థర్మల్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి కొరకు మండించిన ముడి బొగ్గు యొక్క ఫ్లై యాష్ ను తరలించుట కొరకు నిర్మిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలియజేయడం జరిగింది.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగర భాస్కర్

## 50 కుటుంబాలతో కాంగ్రెసు పార్టీలో చేరినతొగర భాస్కర్

ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 20



ఖమ్మం 50 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన తొగర భాస్కర్ ఖమ్మం నగర %దీ=ూ% ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగర భాస్కర్ రాజీనామా చేసి ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ సమక్షంలో చేరిన తొగర భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆక ఆకర్షితుడై నై ఈరోజు 50 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని గత ప్రభుత్వం చేయలేని పనులన్నీ పేదలకు అందిస్తున్న ప్రజా ల పార్టీగా అభివర్ణిస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు 200 యూనిట్ల కరెంటు బిల్లును బిల్లు లేకుండా చేయడం వలన ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని నెల వచ్చేసరికి కరెంటు బిల్లు కోసం ఇంటింటికి తిరిగి అప్పులు అడుక్కోవాల్సి వచ్చిందని టయానికి కట్టకపోతే 75 రూపాయల పైన పడేదని ఈరోజు నాలుగు నుంచి 500 రూపాయలు నెలసరి బిల్లు పేద ప్రజలు కట్టుకోకుండా ఉచితంగా కరెంటు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎంతో రుణపడి ఉన్నట్లు అలాగే స్త్రీలకు ఉచిత బస్సు పెండ్లిండ్లకు పేరంటాలకు వెళ్లాలంటే పేదవారికి కష్టతరంగా ఉండేదని ఈరోజు ప్రజలుఆనందంగా ఉంటున్నారు అన్నారుఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరి రమేష్ గౌడ్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ హుస్సేన్ వాలబోయిన వెంకటేశ్వర్లు పాలకుర్తి నాగేశ్వరరావు 46వ డివిజన్ అధ్యక్షులు ఎస్కే రజ్జి తదితరులు నాయకులు పాల్గొన్నారు

# రైతు సంఘం ఆధ్వర్యంలో దామరచర్ల తాహసిల్దార్ కి వినతి పత్రం.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలి.

## రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్ గౌడ్.





దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 20.

రెండు లక్షలు రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే వారి ఎకౌంట్లో రెండు లక్షల రూపాయలు జమ చేయాలని రైతు భరోసా వానాకాలం యాసింగి రెండు కలిపి ఒకేసారి రైతులకు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను కార్యక్రమంలో పారదర్శక%శీ% గా ఉండే విధంగా చూడాలని రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికర్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రనాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వచ్చి సంవత్సరం పూర్తి అయిన ఎన్నికల ముందు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ అమలు కాలేదు రైతులు రుణమాఫీ వస్తదా రాదా అని ఉన్నారు. గత ప్రభుత్వం కూడా లక్ష రుణమాఫీ అని కొంతమందికి వేసి మరి కొంతమందికి వేయకుండా ఆగిపోయినారని కావున గత ప్రభుత్వం లాగా కాకుండా ఈ ప్రభుత్వం మాట చెప్పినట్లుగా రెండు లక్షల రుణం తీసుకున్న రైతుకు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రాని వారి రైతులకు వెంటనే వారి యొక్క అకౌంట్లో జమ చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఎర్రనాయక్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు. ఇప్పటికీ ఇంకా 40% రైతులు మాఫీ కాని వారు ఉన్నారు అలాగే రైతు భరోసా వానాకాలం వేయకుండా ఉండడం వలన కొంతమంది వ్యవసాయ రైతులు ప్రైవేట్ వడ్డీలకు తీసుకొచ్చి వ్యవసాయం చేసుకోవడం జరిగినది అధిక వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురి అవుతున్నారు కావున ఈ యొక్క ప్రభుత్వం వానాకాలం రైతు భరోసా వేయకపోవడం అదేదో ఇప్పుడు సంక్రాంతి కానుక వేస్తామని అనడం శోచనీయమన్నారు. అలాగే గ్రామాలలో ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటూ 20 సంవత్సరాల నుండి అవస్థలు పడుతున్న పేదవారికి ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి వినోద్ నాయక్ మండల కమిటీ సభ్యులు కోటిరెడ్డి పాపా నాయక్ దయానందుకాజా మోహినిద్దీన్ సుభాని కాంతారావు విజయ్ మట్టారెడ్డి చంద్రకళ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్

అడవిదేవులపల్లి డిసెంబర్ : 20 (తెలంగాణ సమాజం రిపోర్టర్ )




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఎంఈవో ఆఫీసులలో డీఈఓ ఆఫీస్ లో విద్యా వ్యవస్థ సంబంధించిన పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమగ్ర ఉద్యోగుల సమస్యలన్నిటిని పరిష్కరించాలని తమ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కారం చేస్తామని నాడు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చేసరికి ముఖ్యమంత్రి మర్చిపోయినా రా అని ప్రశ్నించారు. సమగ్ర ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం మరియు ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ కోసమే పోరాటం చేస్తున్నారు తప్ప కాంగ్రెస్ కేబినెట్ లో మంత్రి పదవి కావాలనో సిఎం సీట్ కావాలనో సమ్మె చేయడం లేదన్న సంగతి మరచి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఆపివేసి డ్రాపవుట్ అయిన విద్యార్థినీలు చదువుకోవాలని ఎంతో ఆశతో వచ్చిన పేద మధ్యతరగతి విద్యార్థినీల చదువులపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళు చల్లుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సమగ్ర ఉద్యోగుల సమ్మెతో గత పది రోజులుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు జరగకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు మరియు పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో డిసెంబర్ నెలలో అన్ని సబ్జెక్టుల పూర్తి కావాల్సి ఉన్న సమగ్ర ఉద్యోగ సమ్మెతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో 100% ఫలితాలు సాధించాలంటే సమగ్ర ఉద్యోగస్తులందరి సమస్యలు పరిష్కరించి. వారి సమ్మె విరమింప చేసి ప్రభుత్వం వారితో చర్చలు జరిపించి సమ్మె విరమింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంతాలకు పట్టింపులకు పోయి ప్రభుత్వం సమ్మె పై కక్షసాధింపు చర్యలకు పాల్పడితే విద్యార్థుల పక్షాన బలమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు,శీను,రవి,కిరణ్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారంపిల్లలనుదత్తత తీసుకోవాలిజిల్లా ఖమ్మం.కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం

ఖమ్మంతెలంగాణ సమాజం బ్యూరో, డిసెంబర్ 20:



ఖమ్మం.అనాథ పిల్లలను తల్లిదండ్రులుచట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని,దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు.పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి, కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుచట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు.దత్తత పట్ల ఆసక్తి గల వారు %ష్ట్రజూం://ఙఛీఙ.ఱఎ.స్త్రశీఙ.ఱఅ%/ నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి, డి.సి.పి.ఓ. విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రి రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దగ్ధం.

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబరు 20**

ఖమ్మం.దేశానికి హోం మంత్రి గా వున్న వ్యక్తి ఎటువంటి సిగ్గు శరం లేకుండా దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. శుక్రవారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించి హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సరితా క్లీనిక్ సెంటర్ లో దగ్ధం చేశారు ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా వున్నాయి అని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు అని విమర్శించారు మోడీ కూడా అమిత్ షా ను సమర్థించడం తీవ్ర అన్యాయం



అని ఆరోపించారు. అమిత్ షా కు కేంద్ర హోంశాఖ మంత్రి గా వుండే హక్కు లేదు అని వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరుకు ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ఎంపీడీవో మహేష్ బాబు

**దోమ డిసెంబర్ 21 తెలంగాణ సమాజం రిపోర్టర్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు బొంపల్లి, బాచుపల్లి, గొడుగొనిపల్లి, దోర్ణలపల్లి మరియు దోమ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన సంబంధిత పంచాయతీ కార్యదర్శుల సహకారంతో పరిశీలించటం జరిగింది. దోమ మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో మొత్తం 14819 లబ్ధిదారులు ప్రజపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. ఈరోజు వరకు 5200 లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన పంచాయతీ కార్యదర్శుల సహకారంతో పూర్తి చేసుకోవడం జరిగింది. మాకు ఇచ్చిన గడువు లోపల పూర్తిచేయుటకు ప్రతి గ్రామములోని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందుబాటులో ఉంటూ ఆధార్ కార్డులు, డాక్యుమెంట్స్, టాక్సు రసీదు వారి వద్ద ఉంచుకోవలసినదిగా కోరడం అయినది.





# కేటీఆర్ పై కేసుఅక్రమం రాజకీయ కక్షసాధింపులోభాగమే-ఈదుశ్చర్యలు

## రేవంత్ సర్కారు ఆగడాలను అడ్డుకుంటాం







**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 20**

ఖమ్మంఫార్ములా ఈ రేస్ తో తెలంగాణ, హైదరాబాద్ కు 700కోట్లు లాభం వచ్చింది.ఏదో ఒక విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు దిగుతున్న రేవంత్ సర్కార్.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా..ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదు.ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ మీడియా సమావేశంలో కేటీఆర్ పై బనాయించిన అక్రమ కేసు పై తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, గుండాల (ఆర్.జే.సి) కృష్ణ..ఫార్ములాఈ కార్ రేసింగ్ లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ప్రభుత్వం పెట్టిన కేసు అక్రమమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష లో భాగమేనని విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్తయిర్యాన్ని దెబ్బతీయలేవని పేర్కొన్నారు. కేటీఆర్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతోందని, ప్రజాసమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తోందని ధ్వజమెత్తారు. కేటీఆర్ పై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నేతలు ఏదైనా ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో విచారణల పేరిట అక్రమ కేసులు పెడుతుందని వారు ఆరోపించారు. రాష్ట్రం కోసం,రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం కేటీఆర్ పని చేస్తే.ఇవాళ కేటీఆర్ మీద అన్యాయంగా కేసు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని ఎద్దేవా చేశారు.ఫార్ములాఈ కార్ రేసింగ్పై అసెంబ్లీలో చర్చకు పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ ను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు.ప్రజాస్వామ్యవాదులంతా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, గుండాల (ఆర్.జే.సి) కృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమల్ రావు, మాజీ జెడ్పిటిసి వై.వి ప్రసాద్, పార్టీ నాయకుడు తాళ్లూరి జీవన్ కుమార్, జిల్లా మహిళా నాయకురాలు కొల్లు పద్మ, లీగల్ సెల్ నెంబర్ మల్సూర్, మద్దెల విజయ్, ముత్యం కృష్ణారావు, సద్దం షేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ న భారి స్టార్ ఏర్పాటు. యంపోంగు స్టీఫెన్ ( శ్రీధర్)

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిది డిసెంబర్ 20.**

ఈ క్రిస్మస్ నా ప్రజలందరూ ప్రభువు ఆజ్ఞలను పాటించి ప్రభువు దీవెనలు పొందాలని క్రిస్మస్ నిర్వాహకులు శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాడపల్లి లక్ష్మీపురం ఎస్సీ కాలనీ లోని సెమీ క్రిస్మస్ సందర్భంగా వీధిలో భారీ స్టార్ ను లైటింగ్ తో ఏర్పాటు చేశారు. ప్రజలందరూ క్రిస్మస్ ను ఘనంగా ఏర్పాటు చేసుకుని ప్రభువు ఆరాధన కార్యక్రమంలో పాల్గొని మహిమలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం దాసు, కరిమెల కిషోర్, గంధం ప్రతాప్, వట్టేపు బంగారు బాబు గంధం అశోక్, వట్టేపు ప్రవీణ్, రానా పొంగు సుందర్రావు, కొత్త చింటూ తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే బర్తరఫ్ చేయాలి ప్రజా సంఘాల డిమాండ్

**పరిగి డిసెంబర్ 21 తెలంగాణ సమాజం రిపోర్టర్**



పరిగి నియోజకవర్గంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు, జివీస్ ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ పరిగి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, జివిఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని, పదవి నుంచి తొలగించాలని వారి డిమాండ్ చేశారు. అహంకార పూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు, ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి శ్రీ అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు.భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని అన్నారు.అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం,భారతదేశంలో సామాజిక న్యాయం,సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ బండి సంస్థలు లౌకిక భారతదేశంలో ఇలాంటి నాటకాలు చెల్లవని అన్నారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎచ్. సత్యయ్య, రఘురామ్,సీఎచ్ సత్యయ్య, శేఖర్,మొగులయ్య రాంచేందర్, రాజేందర్, రమేష్... తదితరులు పాల్గొన్నారు.

# భవాని భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు

## తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అమరారపు తిరుమలేష్ మాదిగ డిమాండ్

**నల్గొండ తెలంగాణ సమాజం ప్రతినిధి:**



సమాజ సేవకురాలు రాయపూడి భవాని భూములను అక్రమంగా అధికారులు కూల్చడం పట్ల తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అమరారపు తిరుమలేష్ మాదిగ అసహనం వ్యక్తం చేశారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చరిత్ర కలిగినటువంటి కుటుంబం నుంచి వచ్చినటువంటి తిరునగరు గంగాధర్ కుమార్తె రాయపూడి భవాని కొనుగోలు చేసిన ఆస్తుల పట్ల కక్షపూరితంగా కొందరి ప్రోద్భలంతో తన భూమి చుట్టూ వలయంగా ఉన్నటువంటి వాటిని కావాలని అధికారులు తొలగించడం సరైంది కాదని అన్నారు. కనీసం సమాచారం ఇవ్వకుండా అధికారులు పోలీసులు బందోబస్తు నడుమ తొలగించి వేయడం రాజకీయ కక్షలో భాగమేనని తెలిపారు. ఇకముందు రాయపూడి భవాని భూముల జోలికి కనీస సమాచారం లేకుండా వచ్చి తొలగించినట్లయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మా సంఘం నుండి భవాని కుటుంబానికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, ఇక ముందు ఏమైనా ఎలాంటి కూల్చివేతలో జరిగినట్లయితే అవసరమైతే న్యాయ దీక్షకు పూనుకుంటామని ఈ సందర్భంగా వివరించారు

# నేడు .జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 20**



ఖమ్మం: ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శనివారం పర్యటి%శీ%చనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 9 గంటలకు కల్లూరు చేరుకుంటారు. అక్కడ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ పథకం మోడల్ ( నమూనా ) గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శుక్రవారం రాత్రి ఓ ప్రకటన వెలువడింది.

# హన్వాడ మండలం వేపూర్ గ్రామం లో బూతు అదేక్ష్యుల ఎన్నిక..... బి జె పి !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 21**

భారతీయ జనతా పార్టీ హన్వాడ మండలము వేపూర్ గ్రామంలో 01 వ బూతు అధ్యక్షునిగా బండారి గణేష్ ,సెక్రటరీగా గొల్ల రామకృష్ణ యాదవ్ 02 వ బూత్ అధ్యక్షుని గా బూడిది రమేష్ గౌడ్ గారిని, సెక్రటరీ గా %దీ%. రాజు గారిని %ఎయిజూ% మండల నాయకులు శ్రీ రఘు రామ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా 01 వ బూత్ లాభార్తి ప్రముఖ్ గా బోయిని నరేష్ ,మంకీ బాత్ ప్రముఖ్ బల్ రాజు ,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ గోవర్ధన్ ను,బిఎల్ఎ 2 గా తిరుమలేష్ ను, 02 బూత్ లాభార్తి ప్రముఖ్ గా సాయి బాలాజీ ,మంకి బాత్ ప్రముఖ్ మణికంఠ ,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ బెస్త చందు ను,బిఎల్ఎ 2 గా జంగం శ్రీనివాసులు ను గ్రామంలోని సీనియర్ నాయకులు రాములు, వెంకట్రాములు, శేఖర్, విష్ణు, %ఎ% రాజు, నితిన్ కార్యకర్తలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానించడం జరిగింది.



# హన్వాడ మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం ముందు దర్న !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 21**


పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ అవమాన పరుస్తూ, మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాను మంత్రి పదవి నుండి తొలగించాలని, అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,బుద్ధిష్టి సొసైటీ సంఘాల ఆధ్వర్యంలో అనువాడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ తో పాటు, సామాజిక ఉద్యమాలలో పనిచేస్తున్న ప్రజలందరికీ జరిగిన అవమానమని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కారం చేయకుండా,కులం మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తూ, రాజకీయ పబ్బం గడుపుకుంటుందని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అంబేద్కర్ అవమానపరచడం దుర్మార్గమన్నారు. దేశభక్తి ముసుగులో రాజ్యాంగం స్థానంలో మనస్మృతి తీసుకురావడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. అమిత్ షా చేసిన వాక్యానాలపై ప్రజలు ప్రజాతంత్ర వాదులు, దేశభక్తి కోరుకునేవారు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఆర్ఎస్ఎస్ బిజెపి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు ఏదో రకంగా రాజ్యాంగం పై దాడి చేస్తున్నారని అన్నారు. దేశంలో రైతాంగ సమస్య పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తే రైతులను కాల్చి చంపారు. ఎస్సీ ఎస్టీ యాక్టు రద్దు చేయాలని చూస్తే దళితులు తిరగబడితే 11 మందిని కాల్చి చంపారు అని అన్నారు. కావున బిజెపి దుర్మార్గ విధానాలను ప్రజలు తిరస్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ ఆరామ నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములు, ముని మోక్ష%శీ% మాజీ సర్పంచ్ రాములు, దళిత ఇతర నాయకులు సాయిలు వెంకటయ్య,చెన్నకేశవులు, రాములు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

**( కులకచర్ల : తెలంగాణ సమాజం : డిసెంబర్ : 20)**

కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి ఖో,ఖో క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 19 గురువారం సీఎం కప్ జిల్లాస్థాయి ఖో,ఖో క్రీడలు పరిగి మినీ స్టేడియం నందు నిర్వహించడం జరిగిందని, ఖో,ఖో క్రీడలలో భాగంగా మా ఆదర్శ పాఠశాలకు చెందిన వి.వెంకట్ రాష్ట్రస్థాయి ఖో, ఖో క్రీడలకు ఎంపిక కావడం పట్ల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయుల కృష్ణారెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి వెంకట్ ను అభినందించారు.



# మండల పాలన పైతహసిల్దార్లు పట్టు సాధించాలి

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మండలంలోని పి.హెచ్.సి, గురుకులాలుపాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయాలిప్రభుత్వ భూములలో ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలి**

**సంక్రాంతినాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి రెవెన్యూ శాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరోడిసెంబర్ 19:**

ఖమ్మంమండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు.ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూసంక్రాంతి లోపల ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో 4,400 ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంటే వీటిలో దాదాపు 2400 దరఖాస్తులు ఫిజికల్ ఫైల్ అందని కారణంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని పూర్తి చేసేందుకు సంబంధిత ఫైల్స్ వెంటనే రెవిన్యూ డివిజన్ అధికారి,అదనపు కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు.మండలాల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు ఎటువంటి వ్యూహం పాటించాలో ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి తహసిల్దార్ తన దగ్గర ఉన్న పెండింగ్ దరఖాస్తులు ఎలా పరిష్కరించాలో ప్రణాళికను రెవెన్యూ డివిజన్ అధికారికి సమర్పించాలని, సంక్రాంతి వరకు ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పరిష్కారం అవ్వాలని అన్నారు. 5.ఎకరాల కంటే తక్కువ ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులను డిసెంబర్ నెలలో, 10ఎకరాల వరకు ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులు సంక్రాంతి వరకు పరిష్కరించాలని,10 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న దరఖాస్తులను సంక్రాంతి తర్వాత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పరిష్కరిద్దామని కలెక్టర్ తెలిపారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి స్పందన రావడం లేదని, మండల స్థాయి సమస్యలకు జిల్లా వరకు దరఖాస్తుదారులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ లపై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రజావాణికి వచ్చే దరఖాస్తుల డిస్పోజల్ లో క్వాలిటీ పెంచాలని, మండల ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం పెంచాలని అన్నారు.మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని అన్నారు. మండల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ తనిఖీ చేస్తూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శనలో బియ్యం నాణ్యత, ఆహార సామాగ్రి భద్ర పరిచే స్టోర్ రూమ్ ను తప్పనిసరిగా పరిశీలించాలని, దుప్పట్లు ఉన్నాయా, దోమల నుంచి రక్షణకు తీసుకుంటున్న చర్యలు చేపట్టాలని, చిన్న, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు.స్లాట్ బుకింగ్ సమయంలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను అనవసరంగా అధిక సమయం వేచి ఉండేలా చూడవద్దని,ఏదైనా రిజిస్ట్రేషన్ ఆపాల్సి వస్తే రాత పూర్వకంగా కారణాలను తెలియజేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునే వారి ఐడెంటిటీ గుర్తించిన తర్వాతే రిజిస్టేషన్ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రైమ్ ల్యాండ్స్ ను ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా వెంటనే ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవాలని అన్నారు. మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు,ఎంత భూమి ఆక్రమణకు గురైంది, ఎవరు ఆక్రమించారు, దానికి గల కారణాలు,ప్రస్తుత స్థితిగతులు మొదలగు అంశాలపై నివేదిక అందించాలని అన్నారు. ప్రభుత్వం ఎంత భూమి పంపిణీ చేసింది, సంబంధిత లబ్దిదారుల దగ్గర ఇప్పుడు ఎంత ఉంది వంటి వివరాలను సేకరించాలని అన్నారు. ప్రభుత్వ భూ ఆక్రమణదారులలో తక్కువ భూమి ఆక్రమించిన పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరైనా ఉంటే వారి ఆర్థిక స్థితిగతులను నివేదికలో పొందుపర్చాలని అన్నారు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి ప్రధాన కార్యాలయం నుండి మనకు వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలియ జేయాలని, తీసుకున్న చర్యలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకే రకమైన దరఖాస్తుతో ప్రజలు పలు మార్లు కార్యాలయానికి వచ్చే అవకాశం ఉండవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న





**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 20**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు.వీరితో పాటు ఖమ్మం నగర %దీ=హా రాజ% సెల్ అద్యక్షులు తొగరు భాస్కర్, సహాయ కార్యదర్శి తొగరు రమేష్,నగర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ పాషాలు చేరినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న గారిని కండవకప్పి సాదరంగా ఆహ్వానించినారు. 46వ డివిజన్ పరిధిలోని డివిజన్ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన 46వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటదని డివిజన్ అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని చెప్పినారు..ఈ సందర్భంగా 46 వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న మాట్లాడుతూ.గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు 46వ డివిజన్ సారధి నగర్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం 46వ డివిజన్ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాలకు ఆకర్షతుడినై ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినాను.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,46 వ డివిజన్ అద్యక్షులు షేక్ రజి భాయ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు వాల బోయిన వెంకటేశ్వర్లు కోసూరి రమేష్ గౌడ్ మరియు 46 వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమిత్ షాకు హోంమంత్రిగా కొనసాగే అర్హత లేదు







అంబేద్కర్ ను అవమానించటంపై

ఆందోళనలకు పిలుపు

హిందుత్వరాజ్యమేబీజేపీలక్ష్యంఅదానీతోదావూస్ ఒప్పందాన్ని రేవంత్ రద్దుచేసుకోవాలి కాంగ్రెస్ కంటే బీజేపీ అత్యంత ప్రమాదకరంమతోన్మాద బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్ తో కూటమిఇల్లెందులో సీపీఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మూడో మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ప్రారంభోపన్యాసం అరుణ పతాకాలుకవాతుతో ఎరుపెక్కిన బొగ్గుట్ట

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 20**

ఖమ్మంభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తక్షణమే హోం మంత్రిగా అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉండదన్నారు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్ తో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇల్లెందు? 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ లో శుక్ర, శనివారాలు నిర్వహించే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ (ఎం) మూడో మహాసభల్లో తమ్మినేని ప్రారంభోపన్యాసం చేశారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ఒకే ఎన్నిక విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం రద్దయితే ఈ విధానంలో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నా అదీ గత సర్కారు ఎన్ని రోజులు పాలించిందో ఐదేళ్లలో ఆ సమయాన్ని మినహాయించి మిగిలిన కాలానికి మాత్రమే ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వివరించారు. జెమిలి ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. బీజేపీ ప్రయోజనాల కోసమే ఒకే ఎన్నిక విధానాన్ని ముందుకు తీసుకొస్తుందని తెలిపారు. అంబేద్కర్ గొప్పతనం ఏంటి? పదేపదే ఆయన్ని తలుచుకునే కంటే దేవున్ని తలచుకుంటే పుణ్యమైనా వస్తుందని అమిత్ షా వ్యాఖ్యలు చేయడం వెనుక కుట్ర కోణం దాగి ఉందన్నారు. దేవుణ్ణి తలుచుకుంటే పుణ్యం వచ్చిందో లేదో కానీ అంబేద్కర్ ను తలిచితే హక్కులు వచ్చాయని తమ్మినేని స్పష్టం చేశారు. మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా పెట్టాలనేదే బీజేపీ ఉద్దేశమని అన్నారు. సమాజాన్ని కులాల వారీగా విభజించాలని మనుధర్మం చెబుతుందని, చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని అమలు చేస్తుందని చెప్పారు. దళితులకు ఆస్తులు ఉండకూడదని కూడా మనుధర్మం బోధిస్తుందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో అటువంటి మనుధర్మాన్ని అమలు చేయాలనే కుట్రతోనే.ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని రూపుమాపడం కోసమే అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తమ్మినేని పేర్కొన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బందుకు పిలుపునివ్వాలిఅంబేద్కర్ పై వ్యాఖ్యలు చేసిన అమిత్ షాకు హోం మంత్రిగా కొనసాగే అర్హత లేదని, తక్షణం ఆయన రాజీనామా చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ బంద్ కు పిలుపునివ్వాలని విజ్ఞప్తి చేశారు. హిందుత్వ రాజ్యమే బీజేపీ లక్ష్యమని, సెక్యులరిజం, హక్కులను ఇది కాలరాస్తుందని, కార్మిక హక్కులను హరించి వేస్తుందని తెలిపారు. భారత శిక్షాస్మృతిలోనూ సవరణలు చేసి బీజేపీ తన ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను సైతం నిర్వీర్యం చేస్తోందని సూచించారు. ఆర్థిక రంగంలో అదానీ, అంబానీలకు దోచి పెడుతూ బీజేపీ దేశానికి ద్రోహం తలపెడుతోందని హెచ్చరించారు. అదానీ, అమిత్ షాను సమర్థిస్తూ ప్రధాని మోడీ మాట్లాడే కోస్తుండటం సరికాదన్నారు. అదానిని అరెస్ట్ చేయాలని ఓవైపు రాహుల్ గాంధీ ఆందోళనలు చేస్తుంటే ...మరోవైపు అదే పార్టీకి చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఆయనతో ఒప్పందాలు చేసుకోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. దావూస్ లో రూ.12,400 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించు కోవాలని కోరారు. అవినీతి ఆదానీ పెట్టుబడి తెలంగాణకు అవసరం లేదు.. వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జమిలీ చట్టంలో అనేక లొసుగులు ఉన్నాయన్నారు. బీజేపీ ప్రమాదాన్ని నియంత్రించే పార్టీ సీపీఐ(ఎం ) మాత్రమేనని పునరుద్ఘాటించారు. సీతారాం ఏచూరి క్రియాశీలకంగా వ్యవహరించి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి కారణంగానే గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొట్టామని, సీట్లు గణనీయంగా తగ్గాయని తెలిపారు. హామీలు ఏమయ్యాయి రేవంత్. గత కేసీఆర్ ప్రభుత్వం కౌలుదారులను గుర్తించలేదు, కుటుంబ పాలన, నియంతృత్వ పోకడ, ఎమ్మెల్యేల కొనుగోళ్ల కారణంగా ప్రజలు ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని తమ్మినేని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు కేటాయించి రూ.21వేల కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారని, అర్హత ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు రూ.12,000 ఏమయ్యాయని, రూ.4,000 నిరుద్యోగ భృతి ఎటు పోయిందని, ఐదు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు.15 వేల డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చాకే మూసి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఫార్మాసిటీ రద్దు ఎర్రజెండా విజయం గా పేర్కొన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉంటుందా? అని ప్రశ్నించారు.బూర్జువా పార్టీలకు ప్రజాస్వామ్యబద్ధ కమిటీ ఎన్నిక విధానం లేదని తెలిపారు. వచ్చే మూడేళ్లు ప్రజా ఉద్యమాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. శ్రామిక వర్గ పోరాటాలకు ఇల్లందు కేంద్రంగా ఉందన్నారు. ఇక్కడ ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర కమ్యూనిస్టులదని చెప్పారు. బొగ్గుట్టపై అరుణ తోరణం. సిపిఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలను పురస్కరించుకొని ఇల్లందులో ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింగరేణి 24 ఏరియా కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించి ప్రతినిధులు, పరిశీలకులు మహాసభలు నిర్వహించే దేవులపల్లి యాకయ్య నగర్, గుగులోత్ ధర్మా, మోరంపూడి పుల్లారావు ప్రాంగణంలోకి ప్రవేశించారు. ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షులు పి. సోమయ్య మహాసభలకు స్వాగతం పలికారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కార్యదర్శి నివేదికను ప్రతినిధుల ముందు ఉంచారు. ఈ మహాసభలకు పరిశీలకులుగా సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు బండారు రవికుమార్, సీనియర్ నాయకులు మీడియం బాబూరావు, కొండపల్లి పావన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, యర్రా శ్రీకాంత్, నాయకులు ఆనందాచారి, మూడ్ శోభన్, పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, భద్రాద్రి జిల్లా నాయకులు కారం పుల్లయ్య, ఎ. బ్రహ్మచారి, బి. నర్సారెడ్డి, ఎస్ నబీ, ఎం. జ్యోతి, అన్నవరపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా ఏజే రమేశ్, కొక్కెరపాటి పుల్లయ్య, పర్సా చిలకమ్మ, కున్సోత్ ధర్మా వ్యవహరించారు.

## మృతి చెందిన రాచకొండ పోలీసు కుటుంబాలకు భద్రత చెక్కుల పంపిణీ

### - రాచకొండ సిపి సుధీర్ బాబు.

**ఎల్బీనగర్ డిసెంబర్ 20 తెలంగాణ సమాజం ప్రతినిధి**

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి ఆర్మ్ పోలీసు హెడ్ క్వార్టర్ నందు పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాసులు, రోడ్ ప్రమాదములో చనిపోయిన రామన్నపేట్ హెడ్ కానిస్టేబుల్ జ్ఞానశ్యాంసుందర్ రావు కుటుంబ సభ్యులకు రాచకొండ సిపి నేరేడ్ మెట్ లోని కార్యాలయం నందు భద్రత చెక్కులు అందజేయడం జరిగింది. అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు భార్య సునీతకు భద్రత నుండి 7,94,120/- లక్షల చెక్, హెడ్ కానిస్టేబుల్ జ్ఞాన శ్యాంసుందర్ రావు భార్య జ్యోతికి భద్రత నుండి 15,94,960/- లక్షల రూపాయల చెక్ లను ఇవ్వడం జరిగింది. సిపి వారి యోగక్షేమములు తెలుసుకొని వారికి రావాల్సిన పెన్షన్ తొందరగా వచ్చే విదంగా తగు చర్యలు తీసుకోవాలని మినిస్టీరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు ఎన్నో ఏళ్ళ నిబద్ధతతో పోలీసు శాఖలో పని చేసిన అధికారులు మరియు సిబ్బందికి ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని సీపీ హామీ ఇచ్చారు. వివరాలు.... రామన్నపేట్ పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసిన జ్ఞానశ్యాంసుందర్ రావు రోడ్ యాక్సిడెంట్ లో తేదీ 19-06-2024 రోజున మరణించారు. అదే విదంగా యాదాద్రి భువనగిరి ఆర్మ్ పోలీసు హెడ్ క్వార్టర్ నందు రిజర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన శ్రీనివాసులు కాన్సర్ తో తేదీ 27-08-2024 రోజున మరణించారు. ఈ కార్యక్రమములో రాచకొండ అడిషనల్ డిసిపి అడ్మిన్ కె. శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రారెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నా భర్త ఆరోగ్యం బాగాలేదు జైలు నుంచి విడుదల చేయండి

### హిర్యా నాయక్ సతీమణి దేవీ బాయి

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 20 తెలంగాణ సమాజం ప్రతినిధి**

లగచర్ల ఘటన గిరిజన రైతు హీర్య నాయక్ ను తిరిగి సంగారెడ్డి కంది జైల్ కు తీసుకురావడంతో కుటుంబం సభ్యులు ఆందోళన జెల్ గేటు ముందు హిర్య నాయక్ సతీమణి దేవీ బాయి మాట్లాడుతూ నా భర్త ఆరోగ్యం బాగాలేనప్పటికీ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి అక్కడి నుండి నుంచి నిమ్స్ తీసుకెళ్లి నిమ్స్ లో నుండి తిరిగి ఈరోజు కంది జైలుకు తీసుకురావడం నా బర్తకు చాతి నొప్పి వస్తుందని చెప్పి, జైలులో భోజనం పడకపోవడం నన్ను జైల్ నుండి త్వరగా తీసుకుపోవాలని చెప్పి జైల్ తీసుకెళ్లే ముందు తన భార్యతో తన బాధను చెబుతూ కన్నీటితో పర్వతమయ్యారు అదేవిధంగా ఈ కేసులో ఎలాంటి సంబంధం లేకుండా ముంబై లో కూలి పని చేస్తూ జీవనం గడుపుతున్న వినోద్ రాథోడ్ నో రిమాండ్ చేసి జైలుకు తరలించడంతో తల్లి ముని బాయి మాట్లాడుతూ కొడుకుతో సహా నేను జీవనోపాధి కోసం ముంబైలో పొట్టకూటి కోసం కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న మేము దీపావళి పండుగ సందర్భంగా మా స్వగ్రామం కు వచ్చిన సందర్భంగా ఏమీ తెలియని మాకు నా కొడుకును అక్రమంగా అన్యాయంగా జైలుకు తరలించడం మాకు చాలా బాధగా ఉంది మా కొడుకు జైల్లో ఉండలేకపోతున్నాడు అని చెప్పేసి ఈరోజు ములాకత్ కు వెళ్లిన వినోద్ తల్లి ముని బాయి తన ఆవేదనను వ్యక్తం చేశారు జైల్లోఉన్న లగ చర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు



# ప్రభుత్వం పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**...ముకుంద నాగేశ్వర్, టీజేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా**

తెలంగాణ ప్రభుత్వము పరిపాలన సౌలభ్యం కొరకు నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామపంచాయతీలు, ఏర్పాటు చేస్తున్న తరుణంలో పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా, నియోజకవర్గంలో అవకాశం ఉన్న కంకల్, దిర్సంపల్లి- దాదాపూర్, వెన్నచెడ్ మరియు మరికల్ నూతన మండలాలను ఏర్పాటు చేయాల్సిందిగా, నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటుకు అవకాశం ఉన్న పరిగి మండలంలోని బాబాపూర్ ఇంకా అవకాశం ఉన్న గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.గత ప్రభుత్వ హయాంలో నూతన రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయు సందర్భంలో పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడమే కాకుండా పరిగిలో రిలే నిరాహార దీక్షలు కూడా నిర్వహించడం జరిగింది కానీ గత ప్రభుత్వము పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయలేదు.ప్రస్తుత ప్రభుత్వం నూతన రెవిన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంలో పరిపాలనా సౌలభ్యం కొరకు పరిగి నియోజకవర్గాన్ని అనువైన మండలాలతో కలిపి నూతన రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అదేవిధంగా నూతన మండలాల ఏర్పాటులో భాగంగా నూతన మండలాలుగా ఏర్పాటుకు అవకాశం ఉన్న దోమ మండలంలోని దిర్సంపల్లి- దాదాపూర్, పూడూరు మండలంలో కంకల్, చౌడపూర్ మండలంలోని మరికల్, గండీడ్ మండలంలోని వెన్నచెడ్ లను అనువైన గ్రామాలతో కలిపి నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.అదేవిధంగా నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా పరిగి నియోజకవర్గంలో అనువైన చోట నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా పరిగి మండలంలోని బాబాపూర్ గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో అవకాశం, అవసరం ఉన్న చోట నూతన మండలాలను, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని




కోరుతున్నాం.ముకుంద నాగేశ్వర్, టీజేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా.

## నూతన వదువుకు పుస్తే మెట్టెలు అందచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి

**చీలాప్ చెడ్ .డిసెంబర్ 20(తెలంగాణ సమాజం)**

మెదక్ జిల్లా చీలాప్ చెడ్ మండల్ ఫైజాబాద్ లో రోజు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శ్రీ రామిరెడ్డి రఘువీర రెడ్డి సహకారం తో మెదక్ జిల్లా, చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామనికి చెందిన ఎర్రోళ్ల శ్రీరాములు స్వరూప దంపతుల కుమార్తె లక్ష్మి వివాహానికి పుస్తే మెట్టెలు అందచేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు ఏనగండ్ల దశరద్,మండల ఉపధ్యక్షులు ఘనొరె శ్రీనివాస్,మండల సీనియర్ నాయకులూ మన్నే దశరథ్ బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు సత్యం, ఫైజాబాద్ బూత్ అధ్యక్షులు సాయి చందురి వీరేశం పాల్గొన్నారు..




# షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకోవాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గగన్

**తెలంగాణ సమాజం, కాప్రా,డిసెంబర్ 20 :**

కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ నుస్వాధీనం చేసుకోకుండా దోబూచులాడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గతంలో ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం కల్లబొల్లి కబుర్లు చెబుతూ మాటలు చెబుతూ దాటవేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో 2013లో అప్పటి ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నిర్మించబడిన షాపింగ్ కాంప్లెక్స్ లో 10 కమర్షియల్ షెటర్స్ పై అద్దె రూపంలో వస్తున్న ఆదాయం జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కోల్పోతుందని ఆయన తెలిపారు. ఈ విషయమై గతంలో ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం నుంచి తక్షణమే కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ద్వారా జై జవాన్ కాలనీ వారి నుండి 10 షాపింగ్ కాంప్లెక్స్ను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. ఈ విషయంలో తదుపరి నివేదికను జిహెచ్ఎంసి ఎస్టేట్ ఆఫీసర్ కు సమర్పించాలని సూచించినట్లు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు జై జవాన్ కాలనీలోని 10 కమర్షియల్ షట్టర్లను స్వాధీనం చేసుకోవడంలో అనేక రకాల కారణాలు చెబుతూ వాయిదా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఆదేశించి రెండు నెలలు కావస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు గగన్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని, తద్వారా వస్తున్న అద్దెలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి నిర్మించిన కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని మడిగల అద్దె నెలకు సుమారు రూ. 50 నుంచి 60 వేలు వసూళ్లు అవుతుందని తెలిపారు. గత 11 సంవత్సరాల నుండి జిహెచ్ఎంసి కోల్పోతున్న ఆదాయాన్ని ఇప్పటికైనా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు గత ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ధ్రువీకరణ పత్రాలతో పాటు కాప్రా డిప్యూటీ కమిషనర్ పంపిన లేఖతో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం తీసుకొని తక్షణమే షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.



తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# ఏ ఇంట్లోకైనా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా ?

సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారంపై కొంత కాలంగా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. సెలబ్రిటీలు, సామాన్యులు ఇలా ఎవరి ఇంట్లోకి అయినా అనుమతి లేకుండా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా అనేది ప్రశ్న. ఎవరిదైనా ప్రైవేటు స్థలం లేదా భవనంలోకి ఇతర వ్యక్తులు ప్రవేశించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329 ప్రకారం, అనుమతి లేకుండా ఇతరుల భవనాలు, స్థలాల్లోకి చొరబడటం ట్రెస్ పాసింగ్ అనే నేరం కిందకు వస్తుంది. దానికి సందర్భం, కారణాలను బట్టి మూడు నెలలు, ఏడాది వరకు జైలు శిక్ష ఉందని చట్టం చెబుతోంది. ఈ విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి మినహాయింపు లేదు. భారతదేశ చట్టాల ప్రకారం జర్నలిస్టులు, సామాన్య పౌరులు అంతా సమానమే. మీడియా వారైనా సరే, ఏ సామాన్యుడి ఇల్లు అయినా, సెలబ్రిటీ ఇల్లు అయినా వారి గోడ దాటి అనుమతి లేకుండా లోపలికి ప్రవేశిస్తే వారిపై ఆ భవన యజమాని కేసు పెట్టవచ్చు. బ్లిక్ పర్సనాలిటీల వ్యక్తిగత వ్యవహారంపై ప్రజలందరికీ ఉత్సాహం ఉంటుంది. అందుకే మీడియా దాన్ని రిపోర్ట్ చేయవలసి వస్తుంది. అదే సందర్భంలో మీడియాపై భౌతిక దాడి సరికాదు. తప్పు చేస్తే చట్టపరంగా వెళ్లాలి అనేది జర్నలిస్టుల వాదన. చొరబడటంలో కూడా చాలా రకాలున్నాయి. ఆయుధాలతో రావడం, రహస్యంగా రావడం, గోడ దూకడం, రాత్రి వేళ రావడం, గేట్లు పగలగొట్టడం.. ఇలా నేరాన్ని బట్టి కేసు తీరు మారుతుంది. ఒకవేళ వేరే వారు అక్కడ గేట్లు పగలగొట్టినా ఆ దారిలో మీడియా వాళ్లు వెళ్లడం కూడా చట్ట ప్రకారం నేరమే. ఈ స్థలం ఫలానా వారిది ట్రెస్పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అని సాధారణంగా కొన్ని ఖాళీ స్థలాల దగ్గర బోర్డులు పెడుతుంటారు. అనుమతి లేకుండా ప్రవేశించిన వారు శిక్షార్హులు అని దీనర్థం. నిబంధన ఇంటికి, ఇతర ప్రైవేటు స్థలాలకు కూడా వర్తిస్తుంది. మీడియా వారికి, సెలబ్రిటీలకు కూడా ఇందులో మినహాయింపు లేదు. కాకపోతే, అమెరికా వంటి దేశాల్లో ఇది అందరూ పాటిస్తారు. మనదేశంలో చట్టాలపై అవగాహన తక్కువ కాబట్టి, ఎక్కువ మంది దీన్ని గౌరవించరు. కానీ, ఎవరైనా గట్టిగా నిలబడి కేసు పెడితే, కచ్చితంగా చొరబాటు చేసిన వారికి శిక్ష పడుతుంది అంటున్నారు న్యాయనిపుణులు. అంతేకాదు, తమ స్థలం లేదా భవనంలోకి చొచ్చుకు వస్తున్న వారిని ఆపే హక్కు కూడా ఆ స్థల యజమానులకు ఉంటుంది. అయితే దాని అర్థం భౌతిక దాడులు చేయవచ్చని కాదు. వారిని ప్రవేశించకుండా ఆపవచ్చు అని మాత్రమే చట్టం చెబుతోంది. సాధారణంగా దొంగతనం కోసం, దాడులు చేయడం కోసం, ఆక్రమణ కోసం ఎవరైనా ప్రాపర్టీలోకి వస్తే ట్రెస్పాసింగ్ కేసులు పెడతారు. కానీ మాట్లాడటం కోసం, సమాచారం కోసం, లేదా అసలు ఏ ఉద్దేశం లేకుండా ఊరికే ఇతరుల స్థలంలోకి వెళ్లినా కేసు పెట్టవచ్చా అంటే అవుననే చెబుతోంది చట్టం. అంటే ఇక్కడ చొరబాటుదారుని లక్ష్యం ముఖ్యం కాదు. కాకపోతే ఉద్దేశాన్ని బట్టి శిక్ష తీవ్రత మారవచ్చు. కానీ, అసలు ఏ చెడు ఉద్దేశం లేకుండా వెళ్లినా నేరం నేరమే.ందుకంటే, రేపు ఎవరో ఒకరు నీ ఇంటి ముందుకు వచ్చి కూర్చుంటారు. నాకే ఉద్దేశమూ లేదు. ఊరికే మీ ఇంటి ముందు నుంచుంటా అంటే చెల్లదు కదా? బోర్డు పెట్టినా, పెట్టకపోయినా, ప్రతి ప్రైవేటు ఆస్తి మీద యజమానికి హక్కు సహజంగా ఉంటుంది. శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే జర్నలిస్టులపై 2020లో ఈ తరహా కేసు పెట్టించారు. తన నివాసంలోకి అక్రమంగా చొరబడ్డారు అంటూ రిపబ్లిక్ టీవీ రిపోర్టర్, కెమెరా పర్సన్, ఆ బండి నడిపిన డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. అలాగే 2018లో చెన్నైలోని ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను వీడియో తీస్తున్న ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అంటే ఈ విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టమవుతోంది. చట్ట ప్రకారం పోలీసులు కూడా ప్రైవేటు ప్రాపర్టీలోకి వెళ్లడానికి స్పష్టమైన కారణం ఉండాలి. ఒకటి వారికి ఎవరైనా ఫిర్యాదు చేసి ఉండాలి లేదా, వారికి అక్కడ తీవ్రమైన నేరం, తక్షణం ఆపించాల్సిన నేరం జరుగుతోందన్న కచ్చితమైన సమాచారం వచ్చి ఉండాలి, లేదా కోర్టు లేదా ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన సమాచారం వచ్చి ఉండాలి. అప్పుడే మాత్రమే పోలీసులు ప్రైవేటు ప్రాపర్టీలోనికి అడుగు పెట్టగలరు. అయితే భారతదేశంలో చాలా వరకు ఈ చట్టం మీద అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్న వారు కూడా పోలీసులతో అనవసర గొడవ ఎందుకు అనుకుని ఊరుకోవడం సహజంగా కనిపిస్తుంది. ఇక, చొరబడటం మాత్రమే కాదు ఒక వ్యక్తి వెంటపడటం, వెంబడించడం కూడా శిక్షార్హమైన నేరమే. తరచూ వెంటబడటం, ఎక్కడకు వెళ్లినా వెనకాలే వెళ్లడం వంటివి చట్ట ప్రకారం స్టాకింగ్ అనే నేరం కిందకు వస్తాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనం ఇమిడి ఉన్న అంశాల్లో కొన్ని సార్లు మీడియా వెళ్లాల్సి రావచ్చు. అప్పుడు కూడా అది చట్ట వ్యతిరేకమే అయినప్పటికీ విస్తృతమైన ప్రజాప్రయోజనం ఉంది కాబట్టి దాన్ని వెలికితీయడానికి కాస్త రిస్క్ తీసుకోవడం అవసరం అనే వాదన చేయచ్చు. కానీ, అప్పుడు కూడా అది అంతగా ప్రజాప్రయోజనంతో ముడిపడింది అవ్వడం, అందులో కూడా వ్యక్తుల ప్రైవసీకి భంగకరం కాని రీతిలో వ్యవహరించడం లాంటి అంశాలు ముడిపడి ఉంటాయి. చీటికి మాటికీ ఎక్కడ పడితే అక్కడికి మైకులు తీసుకుని దూసుకువెళ్లే అధికారం సాధారణ ప్రజలకు ఎలా ఉండదో మీడియాకు కూడా ఉండదు. దాదాపు పదేళ్ళ క్రితం చిరంజీవి ఇంట్లో ఒక ప్రైవేటు కార్యక్రమం జరిగినప్పుడు ఒక ఇంగ్లీషు పత్రిక ఫోటోగ్రాఫర్ గోడదూకి ఆ కార్యక్రమం లోపలికి వెళ్లారు. అప్పుడు అతనిపై పవన్ కళ్యాణ్ భౌతిక దాడి చేశారు. తరువాత ఫిలిం చాంబర్ లో సినిమా పెద్దలు ఆ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తాజాగా మోహన్ బాబు ఇంటిలోకి మీడియా వెళ్లింది. ఆయనా దాడి చేశారు. ఈ మధ్య ఒక తెలంగాణ నార్కొటిక్స్ అధికారిని ఇంటర్వ్యూ ఇవ్వమంటూ ఒక మహిళా జర్నలిస్టు మీదమీదకు వెళ్లిన ఘటన కూడా ఇటువంటిదే. చిరంజీవి ఘటన సమయంలోనూ ప్రైవసీ అనే అంశం చర్చకు వచ్చింది. మీడియా కూడా తనకున్న పరిమితులు తెలుసుకోవాలి. అందరి ప్రైవసీని మీడియా గౌరవించాల్సిందే. దాన్ని ఉల్లంఘించే హక్కు లేదు. మీడియా కూడా తన పరిమితులు తెలుసుకుని, అక్కడ ఏం జరుగుతోందో చెప్పవచ్చు. రిపోర్ట్ చేయవచ్చు. కానీ ఆవేశపూరిత పరిస్థితులు కుటుంబంలో ఉన్నప్పుడు మధ్యలోకి వెళ్లకూడదు. మీడియా ఆవేశంలో వెళ్లడం పొరబాటు అనిపిస్తుంది. కానీ దానికి ప్రతిగా భౌతిక దాడి చేయడం కూడా సరికాదు. కొందరు అవగాహన లేని మీడియా ప్రతినిధులు అత్యుత్సాహం చూపుతుంటారు. జర్నలిజంలో ఏబీసీడీలు, పాత్రికేయ విలువలు, ఏం చేయాలి, ఏం చేయకూడదు వంటివి తెలియని వారు మీడియాలోకి రావడం వల్ల కూడా సమస్య వస్తోంది. గత కొన్ని రోజులుగా సినీ నటుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మనోజ్‌కు మధ్య వివాదం తలెత్తింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియా తీసుకుని ఆ ఇంటివద్దకు వెళ్లారు. అదే సమయంలో సెక్యూరిటీ మనోజ్ దంపతులను లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలోనే మనోజ్ గేటు బద్దలుకొట్టి ఇంట్లోకి వెళ్లారు. అక్కడే ఉన్న మోహన్‌బాబును ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. ఆయన ఆగ్రహాని గురయ్యారు. అతని మైక్‌తోనే మీడియా ప్రతినిధిని కొట్టారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైన కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు మోహన్ బాబు. గురువారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది.అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఎవరి తప్పు ఎంత ఉన్నదో...న్యాయస్థానం ఏం చెబుతుందో చూడాలి. హైకోర్టు తీర్పు కోసం తెలుగు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు!

# భారత్‌కు ట్రంప్ బెదిరింపు !

మొదటి పేజీ తరువాయి

వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతోంది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు.ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్ఎఫ్ఏపి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది

# హైకోర్టులో కెటిఆర్‌కు స్వల్ప ఊరట

ముఖ్యంగా 13(1)(జీ) సెక్షన్ ఈ కేసుకు వర్తించదు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరైంది కాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ కూడా లేకుండా కేసు పెట్టారు. కేవలం రాజకీయ కక్షసాధింపు కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారు.ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబరు 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కి తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసిందని వాదించారు. సీజన్-9 వల్ల దాదాపు రూ.700 కోట్ల లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు అంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయింది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్టు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు‘ అని కేటీఆర్ తరఫు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ‘ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమే. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదు. దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. కేసు నమోదు కోసం గవర్నర్ నిర్ణయానికి పంపారు. గవర్నర్ ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు డబ్బు విదేశీ కరెన్సీలో చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్‌బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థికశాఖ అనుమతి కూడా లేదు‘ అని ఏజీ వివరించారు. గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు అనేది దర్యాప్తు కోసమేనని వివరించారు. కేసు పూర్తి వివరాలు అభియోగపత్రంలో ఉంటాయని, రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి పిటిషన్ వేశారు.

# హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. “చౌతాలా చాలా ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పని చేశారు. తన తండ్రి దేవీ లాల్ పనులను మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేశారు” అని ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ చేశారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. ‘చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివాళులు. ఆయన తన జీవితాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు’ అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హరియాణా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. “ఓం ప్రకాశ్ చౌతాలా సీఎంగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్?గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహించలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్దన్నయ్య లాంటివారు” అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హరియాణాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను’ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

# కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ కుట్ర

కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా-ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా-ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.

# మహిళల సంక్షేమం కోసమే చట్టాలు భర్తలను బెదిరించడానికి కాదు

## కుటుంబానికి బలమైన పునాదిగా వివాహ వ్యవస్థసుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

తీవ్ర మనస్పర్థలతో విడివిడిగా నివసిస్తున్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెలలోగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. అతడిపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేసింది. భార్య తరఫున గట్టిగా బేరసారాలు చేసేందుకు భర్త, అతని కుటుంబ సభ్యులపై తీవ్రమైన నేరారోపణలు చేయటం కూడా పరిపాటిగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది. ఈ డిమాండ్లలో అత్యధికంగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం తెలిపింది. గృహ హింస ఫిర్యాదులతో రంగంలోకి దిగే పోలీసులు కూడా భర్త తరఫు బంధువుల్లో వృద్ధులను, అనారోగ్యంతో ఉన్నవారిని కూడా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేస్తున్నారని, ఈ ఘటనలన్నీ గొలుసుకట్టు మాదిరిగా ఉంటాయని పేర్కొంది. తన భర్తకు రూ.5 వేల కోట్ల ఆస్తులున్నాయని, అతడి తొలి భార్యకు రూ.500 కోట్లను భరణంగా ఇచ్చారు కనుక తనకూ అదే స్థాయిలో చెల్లించాలన్న పిటిషనర్ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. కుటుంబ కోర్టు నిర్ణయించిన రూ.12 కోట్ల భరణాన్ని ఖరారు చేసింది. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భర్తకు వ్యాపారంలో నష్టాలు వచ్చి దివాలా తీస్తే మాజీ భార్య వచ్చి ఆ కష్టాల్లో ఏమైనా భాగం పంచుకుంటుందా? అని ధర్మాసనం ప్రశ్నించింది.